మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పల్లెలకు మహర్దశ..!

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**వంగూరు, జూలై 05 ప్రభాతవార్త:** పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలుగా నిలుస్తూ అభివృద్ధికి దోహద పడేందుకు అన్ని విధాలుగా పల్లెలను అభివృద్ధి చేసి పల్లెల్లో జీవిస్తున్న ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రత్యేక చొరవ చేపడుతున్నామని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. వంగూరు మండలం చాకలి గుడిసెలో రూ.40లక్షలతో నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, రూ.20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా మౌళిక సదుపాయాలను కల్పించి గ్రామాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి పరిచి పల్లెల్లో జీవిస్తున్న ప్రజల జీవన విధానాన్ని మెరుగు పర్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు చూపుతో వ్యక్తిగత రుణాలను అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజిత రాజ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# భూదందాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే..!

**- త్వరలోనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం..**

**- మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ భూదాన్ భూములు 173,174,175లో ప్రభుత్వ భూములు 220, 221లో ఫ్యాబ్రికేటెడ్ తప్పుడు పత్రాలు సృష్టించి ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా భూకబ్జాలకు పాల్పడుతున్నారని మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. భూత్పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆధారాలను బయట పెట్టారు. అనంతరం భూత్పూర్ మండలంలోని కత్తిగాని చెరువు నుంచి ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా లక్షలాది రూపాయల విలువ చేసే నల్లమట్టిని ఎమ్మెల్యే దోచుకుంటున్నారని, దానికి సబంధించిన వీడియో ఆధారాలు బయటపెట్టారు. భూత్పూర్ మండలంలోని నల్లమట్టి, చిన్నచింతకుంటలో ఇసుకను దోచుకున్న ఎమ్మెల్యే ఇప్పుడు అనుచరులు ద్వారా భూదందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తప్పుడు పత్రాలు సృష్టించి నిజమైన పట్టాదారులను వేధింపులకు గురి చేస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే అతని అనుచరులపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆధారాలు సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భూత్పూర్ మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

# అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ..

**- కౌలు రైతులకు రూ.15వేల పెట్టుబడి.**

**- ఉపాధి హామీ కూలీలకు రూ.12వేల ఆర్థిక సహాయం**

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వంగూరు, జూలై 05 ప్రభాతవార్త:** దుక్కి దున్ని సాగుచేసి ప్రజలకు ఏ కష్టం లేకుండా అన్నం పెట్టే రైతన్నకు పంట సాగు చేసుకునేందుకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రైతన్నలు ఇబ్బందులు పడకూడదనే సముచిత ఆలోచనతో కాంగ్రెస్ పాలనలో ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతన్నకు అండగా నిలిచిందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం వంగూరు మండలంలోని మాచినోనపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాటముచ్చట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట సాగుకోసం ఎరువులు,విత్తనాలు, డ్రిప్‌లు, వ్యవసాయానికి అవసరమగు పనిముట్లను సబ్సిడీ క్రింద అందించి రైతన్నకు బాసటగా నిలిచామని ఆయన గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలను అందించి మహిళల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను చదువుకునేందుకు పేదింటి విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక మధ్యలోనే చదువును నిలిపివేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబాలకు అండగా ఉండి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించి పేదింటి విద్యార్థులకు కూడా చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించి పేదింటి విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వారి కూలీ డబ్బులు సకాలంలో అందించి జీవనోపాధిని పెంచామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టారని, 100 రోజుల పనిని కల్పించి కూలీలను బాసటగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. పేదింటి వారి గృహకల్పనను నేరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇంట్లో ఇద్దరు ఉంటే ఇద్దరికి పెన్షన్ అందించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమాయకులు మృతి చెందడం చూసి సోనియాగాంధీ మనస్సు చలించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజలు బ్రతుకులు మారుతాయనే ఉద్ధేశ్యంతో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కల్వకుంట్ల కుటుంబ బ్రతుకులు మారాయి కానీ తెలంగాణ ప్రజల బ్రతుకులు చింద్రమయ్యాయన్నారు. ఎరువులు, విత్తనాల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో, డీజీల్ ధరలు పెంచి మధ్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోవు కాలంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించుకొవడానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం, ప్రతి ఆడబిడ్డ తెలంగాణలో ఎక్కడైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని, ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ, రూ.4వేల పెన్షన్‌ను అందించి బాసటగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు రూ.12వేల ఆర్థిక సహాయం అందజేస్తామని, కౌలు రైతులకు పెట్టుబడి సహాయం రూ.15వేలు అందిస్తామన్నారు. అదే విధంగా ఉల్పర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి, యూత్ అధ్యక్షులుగా ఐలయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, నాయకులు పాండురంగారెడ్డి, హరీష్‌రెడ్డి, నారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివశంకర్ తదితరులు ఉన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


నూతన కమిటీ సభ్యులతో చిక్కుడు వంశీకృష్ణ

# పాలమూరు ఓటరు తీర్పు ఎటు..?



**- గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అంచనా..**
**- ఏ పార్టీకి చూసినా సగానికి పైనే మెజార్టీ..**
**- ఒకసారి విశ్వసిస్తే ఓట్లు వేస్తారనే నమ్మకం..**
**- అవుననే అంటున్న గత ఎన్నికల ఫలాతాలు..**
**- అందుకే పాలమూరుపై పట్టు కోసం పార్టీల యత్నాలు..**

**పాలమూరు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం ఇక్కడి నుంచే అధికారపక్షంపై కౌంటర్లు విసురుతున్నారు. పాలమూరుపై పట్టు కోసం విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే యూత్ డిక్లరేషన్ అంటూ కాంగ్రెస్, యువతకు భరోసా పేరుతో బీజేపీ నేతలు భారీ ర్యాలీలు నిర్వహించి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. పాదయాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అవినీతి, ఉద్యోగాలు, పాలమూరు ప్రాజెక్టు నీళ్లపై ప్రచారాస్త్రాలు విసిరారు. ఒక సారి పాలమూరు ప్రజల గుండెల్లో చోటు సంపాదిస్తే వారు ఆదరిస్తారని చరిత్ర చెబుతున్నది. ఏ పార్టీని విశ్వసించినా ఉమ్మడి జిల్లాలో సగానికంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. గత 2004,2009,2014,2018లో జరిగిన సాధారణ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.**

*- మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త*

**టార్గెట్ 14...**

అన్ని పార్టీల దృష్టి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలపైనే ఉన్నది. పాలమూరులో పాగా వేస్తే రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు తీసుకురావొచ్చని అభిప్రాయంతో ముందుకుసాగుతున్నారు. అయితే గత ఎన్నికల ఫలితాలను ఒక సారి చూస్తే పాలమూరు ఓటరు మహాశయుల తీర్పు కాస్త భిన్నంగా ఉందని చెప్పవచ్చు. 2004. 2009, 2014 సాధారణ ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు సీట్లను ప్రముఖంగా గెలుచుకున్నాయి. ఏ పార్టీ చూసుకున్నా కనీసం సగానికంటే ఎక్కువే సీట్లను గెలిపించిన విషయాన్ని గమనించవచ్చు. 2018లో మాత్రం టీఆర్ఎస్ అసెంబ్లీ స్థానాల సంఖ్య 13కు చేరింది. దాదాపు క్లీన్ స్వీప్ చేసే దిశగా అడుగులు పడ్డాయి. 20014లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా కొన్ని కొత్త హామీలను సైతం నెరవేర్చడం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పథకాలు రూపొందించడం పార్టీ గెలుపునకు కలిసొచ్చిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**2004 ఫలితాలు..**

| పార్టీ | గెలిచిన సీట్లు |
|---|---|
| టీడీపీ | 01 |
| టీఆర్ఎస్ | 07 |
| కాంగ్రెస్ | 01 |
| ఇండిపెండెంట్లు | 03 |
| ఎస్‌పీ | 01 |

**2009 ఫలితాలు..**

| పార్టీ | గెలిచిన సీట్లు |
|---|---|
| టీడీపీ | 09 |
| టీఆర్ఎస్ | 01 |
| కాంగ్రెస్ | 04 |
| ఎస్‌పీ | 00 |
| ఇండిపెండెంట్లు | 00 |

**2014 ఫలితాలు..**

| పార్టీ | గెలిచిన సీట్లు |
|---|---|
| టీడీపీ | 02 |
| టీఆర్ఎస్ | 07 |
| కాంగ్రెస్ | 05 |

**2019 ఫలితాలు..**

| పార్టీ | గెలిచిన సీట్లు |
|---|---|
| టీడీపీ | 00 |
| టీఆర్ఎస్ | 13 |
| కాంగ్రెస్ | 01 |

**పాలమూరుపై ఫోకస్..**

ఉమ్మడి పాలమూరు జిల్లాపై ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షాలు సైతం ఉమ్మడి మహబూబ్‌నగర్‌పై పట్టు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ నుంచి మోడీ, అమిత్‌షా వంటి జాతీయ నేతలు సైతం పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే పలుమార్లు చర్చలు, సర్వేలు జరిగాయి. కాంగ్రెస్ నుంచి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా నుంచే పోటీ చేసే అవకాశం ఉందంటూ ఆ పార్టీ నేతలే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇక అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి సైతం సీఎం కేసీఆర్ పాలమూరు జిల్లా నుంచే పోటీ చేస్తారనే ముమ్మర ప్రచారం సాగింది. ఇలా రాష్ట్ర రాజకీయాల్లోనే పాలమూరు ఒక హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ పట్టు సాధిస్తే రాష్ట్రంలో సైతం పట్టు దొరుకుతుందని, అధికారంలోకి రావొచ్చనే అంచనాలతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

**పథకాల చుట్టే రాజకీయం..**

బీఆర్ఎస్ ఇప్పటికే సబ్బంద వర్గాలను ఆకర్షించేలా ఉన్నట్లు చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆ దిశగా ఆలోచిస్తూ చర్యలు తీసుకుంటున్నది. కాంగ్రెస్ పార్టీ పథకాలను మరింత ప్రజల్లోకి - మిగతా2లో..

# తొమ్మిదేండ్ల పాలన దేశానికే ఆదర్శం..!

**- అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు**
**- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**
**- రాజాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో/రాజాపూర్, జూలై 5, ప్రభాతవార్త :** తొమ్మిదేండ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొదటగా లారీ అసోసియేషన్ వెల్డింగ్ కార్మికుల భవన నిర్మాణానికి శాలివాహనయ సంఘం భవనం, మున్నూను కాపు సంఘం,రాజాపూర్ మండల ముదిరాజ్ సంఘం,బుడగ జంగాల సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘం బిల్డింగ్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం మటన్ మార్కెట్, గ్రామంలో పలు సీసీ రోడ్లకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని కులాలు, మతాలు, వర్ణాలకు ఆత్మీయ భవనాలను సర్కార్ నిర్మిస్తుందన్నారు. 2014 తర్వాత ప్రతి గ్రామంలో, మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చ జరపాలన్నారు. ఏఏ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలో ఏ మేరకు అమలవుతున్నాయో ప్రజలు గమనించాలన్నారు. పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎన్నికల సమయంలో చాలా మంది చాలా రకాల చెబుతుంటారని, ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడొద్దన్నారు. తమకు ఏ ప్రభుత్వం మేలు చేసిందో గమనించి మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి.రాజాపూర్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, నాయకులు నాగిరెడ్డి, రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# శిల్పారామంలో అమ్యూజ్‌మెంట్ పార్క్..!

**- దక్షిణ కొరియా తరహాలో ఏర్పాటు..**
**- మహబూబ్‌నగర్ టూరిజం హబ్‌గా మారుస్తాం..**
**- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో దక్షిణ కొరియా తరహాలో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటుచేస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మంగళవారం దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో అధికారులతో కలిసి మంత్రి పర్యటించారు. సియోల్ నగరంలోని డీ-మిలిటరీ జోన్ సమీపంలో ఏర్పాటుచేసిన చిల్డ్రన్ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఎంతో అద్భుతంగా ఉందని, ప్రపంచ పర్యాటకులను ఈ పార్క్ ఎంతగానో ఆకర్షిస్తున్నదని మంత్రి కొనియాడారు. ఇదే పార్క్ తరహాలో వచ్చే అయిదు నెలల్లో శిల్పారామంలో ఏర్పాటు చేసిన పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు.చిన్నపిల్లలు,యువతను ఇది ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. పర్యాటక శాఖ ఎంపీ మనోహర్‌తో కలిసి మంత్రి అమ్యూజ్‌మెంట్ పార్కును సందర్శించారు. పార్క్ నిర్వాహకులతో పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక టూరిజర్ డెస్టినేషన్‌గా మార్చలన్నదే తన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్, టెంట్ సిటీ, నెక్లెస్ రోడ్డు, శిల్పారామం, మన్యంకొండ రోప్ వే , కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ , సస్పెన్షన్ బ్రిడ్జి , ఐలాండ్ తదితర టూరిజం అట్రాక్షన్‌తో ఏపీ, తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర నుంచే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చేలా తీర్చిద్దిదడమే తమ లక్ష్యమన్నారు.


సియోల్‌లో అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను సందర్శిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సియోల్‌లో అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను సందర్శిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 05 ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను బుధవారం కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఐడీఓసీ గ్రౌండ్ ఫ్లోర్ లోని కార్యాలయాలను కలెక్టర తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజల సౌకర్యవంతంగా కూర్చునేలా కూర్చీలను ఏర్పాటు చేసే ప్రదేశాన్ని ఆయన పరిశీలించి తాగునీటి వసతిని కల్పించేందుకు కలెక్టర్ తన వ్యక్తిగత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ ఏఓ,ఎన్ఐసీ కార్యాలయాలతో పాటు మహిళా శిశు సంక్షేమ,గనులు,భూగర్భ జలవనరులు తదితర శాఖలను తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లో నెలకొని ఉన్న వసతులను, నిర్వహణ తీరును గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు. మొక్కలు గ్రీనరీని పరిశీలించి ప్రతి రోజు నీటిని మొక్కలకు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. పరిశుభ్రత కలెక్టర్ సూచించారు.సీసీకెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు.


కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# మాదవ ద్రవ్యాల ఉత్పత్తి, వాడకంపై కఠిన చర్యలు తప్పవు..!

**- విద్యార్థులు, యువతకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**
**- నార్కోటిక్స్ కమిటీ జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**వనపర్తి, జూలై5, ప్రభాతవార్త:** జిల్లాలో మాదవ ద్రవ్యాల ఉత్పత్తి, వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. నశాముక్త్ భారత్‌లో భాగంగా ఐడివోసి సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కమిటీ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించగా కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణకై నార్కోటిక్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా బుధవారం మొదటి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో గంజాయి ఉత్పత్తి లేదా ఇతర మత్తు పదార్థాలు తయారు చేయడం, ఇతర ప్రాంతాల నుండి రవాణా కావడం, వాటిని స్వీకరిస్తున్న వారి వివరాలు రాబట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీం పని చేస్తుందన్నారు. సమాచారం తెలుసుకోవడమే కాకుండా సమాచారం అందిన వెంటనే దాడి చేసి పట్టుకునేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. అయితే అంతకుముందు జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్న వారు ఉన్నారా ఎలాంటి ప్రదేశాల్లో ఉన్నారు. వారికి మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుంది అనే వివరాలు సేకరించడానికి కమిటీలోని ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాలయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలు, చట్ట ప్రకారం తీసుకునే చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. తెలిసి తెలియని వయసులో కొంతమంది విద్యార్థులు చెడు సాంగత్యం వల్ల చెడు అలవాట్లకు గురై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు లేదా ఇతర మాదక ద్రవ్యాల ఉత్పత్తి జరుగుతుంటే మాత్రం అలాంటి వారిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు ఉంటే వారిని వైద్యం చేయించి తిరిగి మామూలు మనిషిగా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం, ఉత్పత్తి పై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేక బృందం సిద్ధంగా ఉందని అయితే ఎవరో ఒకరు మాదక ద్రవ్యం తీసుకుంటున్న వారిపై కాకుండా అసలు అది ఇక్కడి నుండి సరఫరా అయింది అసలు మూలం ఎక్కడుందో తెలుసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు. ప్రతి నెల కమిటీ సమావేశం ఏరానపటు చేసుకుని తమకు అందిన సమాచారాన్ని పంచుకోవడం, ఎప్పటికపునపడు కొత్త ఆలోచనలో ముందుకు పోవడం జరగాలని అన్నారు. జిల్లాలోని ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసినా లేదా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిసిన వెంటనే 100 నంబర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రష్మి, సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డీఎస్పీ అవినాష్, ఎస్ఐ, ఎఫ్ఆర్‌వో మహేందర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారిగా జాకీర్ హుస్సేన్, విద్యాశాఖ, వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ,ఎస్‌పి


సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

## బీజేపీ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త:**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఈటెల రాజేందర్ గారి షామిర్‌పేట నివాసంలో కల్వకుర్తి బీజేపీ నాయకులు కలిసి మెమెంటో, శాలువాలతో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచే యాలని కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేసి ఆచారిని ఎమ్మె ల్యేగా గెలిపించుకోవాలని కోరారు. కేసీ ఆర్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, కల్వకుర్తి బీజేపీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, శ్రీకర్ తదితరులు ఉన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి..



**కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త:**అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని పార్ల మెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి, అచ్చంపేట నియో జకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను ఎంపీ రాములు బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో అందించారు. కల్వ కుర్తి మండలం తోట పల్లి గ్రామానికి చెందిన లలితమ్మకు మంజూరైన రూ. 16వేలు, వంగూరు మండలం పోల్కం పల్లి గ్రామానికి చెందిన రాములుకు మంజూరైన రూ.15వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రాములు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ స త్యం అన్నారు. పట్టణ పరిధి లోని వార్డు నెం.22లో రాంరె డ్డి ఇంటి నుంచి ఎక్సైజ్ కార్యా లయం వరకు, నయీం ఇంటి నుంచి జంగయ్య గౌడ్ ఇంటి వరకు వేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కౌన్సిలర్ బోజిరెడ్డి, వైస్ చైర్మన్ షాహేద్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో చేప ట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సైదుబాబు, శివకృష్ణ, మాజీ వార్డు సభ్యులు వివేకానంద, కాలనీ వాసులు నర్సింహ్మాగౌడ్, రఘు, నరేందర్, కాశీ, మధు, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## దేవాలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ..

**- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 2వ వార్డు కావేరమ్మపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రహరీ నిర్మాణానికి బుధ వారం శ్రీకారం చుట్టారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతి థిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి డబ్బు లు మంజూరు చేయడంతో పనులు ప్రా రంభించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, వైస్ చైర్ పర్సన్ పాలాది రామ్మో హన్, కౌన్సిలర్ బుక్క వెంకటేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దోరెపల్లి రవీందర్ జన్మదిన వేడుకలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దోరెపల్లి రవీం దర్ జన్మదిన వేడుకలను జడ్చర్ల ము న్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. ముందుగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రవీందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాల యంలో, లైట్ మో టర్ ట్యాక్సీ స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా నాయకులు రవీందన్‌ను సన్మానించి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లత సుధాకర్, ఆల్మాస్, రవిశం కర్, ఆంజనేయులు, పర్వతాలు, నరేశ్, హరీష్, శివ, చందు, ఖదీర్, రాజేదర్‌గౌడ్ పాల్గొన్నారు.

## పాలమూరు ఓటరు తీర్పు ఎటు..?

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొన్ని పథకాలు సైతం కీలకంగా దోహదపడ్డాయని మేధావులు చెబుతున్నారు. ముఖ్యంగా రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500 వంట గ్యాస్ సిలిండర్, 18 ఏండ్లు దాటిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ వంటి పథకాలతో ఓటర్లను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయని రాజీకయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఖమ్మం సభలో వృద్ధులకు, ఇంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్ రూ.4000 ఇస్తామని ప్రకటించడం చర్చనీయాం శమైంది. గత వారం కింద సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ రూ.4వేలకు పెంచుతున్నట్లు ప్రకటించడంతో అదే బాటలో కాంగ్రెస్ కూడా నడుస్తున్నది. ఇక రానున్న రోజుల్లో ఏపే పార్టీలు ఇంకా ఎన్ని పథకాలు తీసుకొస్తారో, ఓటర్లకు ఎలా గాలం వేస్తారో వేచి చూద్దాం.

# లక్ష్మమ్మకు కన్నీటి వీడ్కోలు..!

**- ఉన్నత కుటుంబంలో పుట్టిన పేదవారి అభివృద్ధే ఆమె కర్తవ్యం...**

**- అంత్యక్రియల్లో పాల్గొన్న పలువురు నేతలు**

**వంగూరు, జూలై 05 ప్రభాతవార్త:**ఉన్నత కుటుం బంలో జన్మించి పేదోడి ఆకలి తీర్చేందుకు అనుని త్యం పోరాటాలతో ముందుకు సాగి బడుగు, బల హీన వర్గాల ప్రజలతో మమేకమై వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకొని అమ్మ అని పిలిస్తే పలుకుతూ పేదోడికి కడుపు నిండా భోజనం పెట్టి ఆకలి తీర్చిన వంగూరు మాజీ సర్పంచ్ వేణెపల్లి లక్ష్మమ్మ. లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు హాజరై లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొని చితిలో కట్టెలు పేర్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రజలకు ఏ సమయంలోనైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన గడప తట్టితే కాదనకుండా క్షేమంగా ఉండే విధంగా చూస్తూ మేమున్నామనే భరోసా కల్పిస్తూ ప్రజల మన్ననలను పొందారని వారు పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి కోసం తన అనుచరగణాన్ని ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసి సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా నియమించేందుకు కృషి చేస్తూ రాజకీయ వ్యూహాలను రచిస్తూ ప్రజల సేవే మార్గంగా ముందుకు సాగారన్నారు. లక్ష్మమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వంగూరు గ్రామ ప్రజలే కాకుండా వివిధ గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు హాజరై అంతిమయాత్రలో పాల్గొని కడసారి చూపు చూస్తూ కన్నీటి వీడ్కోలు పలికారు.



వేణెపల్లి లక్ష్మమ్మ కుమారుడు వేణెపల్లి గణేష్‌రావును పరామర్శిస్తున్న ప్రభుత్వ విఫ్



వేణెపల్లి లక్ష్మమ్మ అంత్యక్రియల్లో ప్రభుత్వ విఫ్



వేణెపల్లి లక్ష్మమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రాములు



వేణెపల్లి లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

# మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి..

**- గ్రా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలి**

**- సమ్మె నోటీసు అధికారులకు అందజేత**

**- గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ చారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి**

**వీపనగండ్ల, జూలై5, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో తె లంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 6 నుండి జరిగే సమ్మెను విజయ వం తం చేయాలని కోరుతు నరగామ పంచాయతీ కార్మికులతో కలిసి వీపనగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో డీపీవో, ఎంపీడీవోకు, ఎంపీపీ, సర్పంచ్ వేరువేరుగా సమ్మె నోటీసు అందజేశారు . ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు డు బాలకృష్ణ చారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మా ట్లాడుతూ... గ్రామ పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెం చాలని, మల్టిపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, కారోబార్ , బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలని, ప్రమాదం లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షల పెంచాలని డిమాండ్ చేస్తు, 8 గంటల పని దినాన్ని అమలు చేయా లని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు జాతీయ అర్జిత సెలవు దినాలను అమలు చేయాలని, ట్రాక్టర్స్ డ్రైవర్‌కు పంచాయ తీల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలి, ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని, ఇత ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని, తక్షణమే ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని ఎడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సీఐటీయు అనుబంధ నాయకులు వెంకటయ్య, కృష్ణారెడ్డి, నరసింహ, ఈశ్వరమ్మ, గంగమ్మ, రాములమ్మ, సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీకి కమలేశ్వర్ రావుకు సమ్మె నోటీసు అందజేస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘాల జేఏసీ



ఎంపీడీవో కథలప్పకు సమ్మె నోటీసు అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

## నిరంకుశ పాలనను గద్దె దించేందుకే కాంగ్రెస్‌లో చేరికలు...

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



వంశీకృష్ణ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**వంగూరు, జూలై05 ప్రభాతవార్త:**రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనలో విసుగు చెందిన ప్రజలు సొంత పార్టీ కార్యకర్తలనే విస్మ రించి ధనార్జనే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభు త్వ నిరంకుశతత్వాన్ని గద్దె దించడానికే బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నార ని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చి క్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండలం ఉ ల్పర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు జాజాల చెన్నయ్య, మల్లేష్, శోభన్‌బాబులతో పాటు మరికొంత మంది బీఆ ర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచే యాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అలిసిపోయిన ప్రతి పౌరుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసి రాష్ట్ర ఫలాలను దక్కించుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, లక్ష్మయ్య, గౌస్‌బాబా, ఊషన్న, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని అధికమించేలా చదవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జీ రమేష్‌బాబు



విద్యార్థినులకు మెటీరియల్స్‌అందజేస్తున్న జిల్లా జడ్జీ రమేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 05 ప్రభాతవార్త:**ఉజ్వల భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని ఏర్పరుచుకొని విద్యార్థులు పట్టుదలతో చదవాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు సూచించారు. ప్రభుత్వం అందించే నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, బెడ్ షీట్ కార్పెట్, గేమ్స్ మెటీరయల్‌ను జిల్లా జడ్జీ 70 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహన్ని సందర్శించిన జిల్లా జడ్జీ రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వసతి గృహాలను సందర్శించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా తాము వసతి గృహాల విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను పరీక్షిస్తామని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల అకాంక్షను నేరవేర్చే విధంగా కష్టపడాలని, ఉన్నత స్థానంలో నిలిచేలా అహర్నిశలు శ్రమించాలన్నారు. విద్యార్థులకు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి పత్రికల్లో ఫోటోలతో ప్రచారం చేయిస్తామన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో విద్యార్థులకు ఈ విధమైన సదుపాయాలు ఉండేవి కాదని, ప్రస్తుతం మీరంతా చాలా అదృష్టవంతులని ఆయన అన్నారు. అందుకు వసతులు కల్పిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులకు విద్యార్థులతో చప్పట్లు కొట్టించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ సబిత మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించేలా పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు ఉన్నతాధికారులతో మాట్లాడి కల్పించేందుకు దోహద పడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్, వార్డెన్ హేమలత, కోర్టు సిబ్బంది దేవకి, కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు..





కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** వనపర్తి మండలం మెంటపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ యువకులు వార్డు సభ్యులు చంద్రకాంత్, వార్డు సభ్యులు భర్త మంద రాములు, మంద వెంకటయ్య, మంద దేవేంద్రం , వెంకటయ్య, గుడిసె బుచ్చన్న లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ నుండి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి అధికంగా వలసలు రావ డం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మెంటెపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా రాచాల వెంకటేశ్వర్ రెడ్డి, ఉపా ధ్యక్షులుగా మంద రాములు, మంద వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా రాచాల సంతోష్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మధు అలియాష్ అబుల్ కోశాధికారిగా వార్డు సభ్యులు మంద చంద్రకాంత్ , కార్యదర్శిగా లక్ష్మణ్, ఎస్సీ కమిటీ అధ్యక్షునిగా మంద కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మందసంజన, మెంటెపల్లి రాములు, రాచాల ధర్మారెడ్డి, రాచల రాఘవరెడ్డి, ఎండి బాబు లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్‌నాయకులు పట్టణ కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి సురేష్



**వీపనగండ్ల, జూలై5, ప్రభాతవార్త:** బుధవారం వీపనగండ్ల మండల కేం ద్రంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కల్వరాల , వీపనగండ్ల గ్రా మాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా కల్వరాల గ్రా మంలో అంగన్వాడీ సెంటర్, గ్రామ పంచాయతీ , యునాని సెంట ర్స్‌ను సందర్శించారు. గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టికాహారం అందించా లని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. యునాని సెంటర్‌లో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి వాకబు చేశారు. వీపనగండ్ల గ్రా మంలో నర్సరీని , మన ఊరు మన బడి పాఠశాలను సందర్శించారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటడం ప్రారంభించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, వీపనగం డ్ల గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, కార్యదర్శులు కురుమయ్య, నరేష్, ఎంపీవో బద్రినాథ్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలి..



**పెబ్బేరు, జూలై5, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎసన మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం బు ధవారం అయ్యవారిపల్లి, గుమ్మడం గ్రామాల ముఖ్య కార్యకర్తల, నా యకులకు కలిసి పార్టీ బలోపేతం చేసేందుకు కృషిచేయాలని కోరారు. సంక్షేమ పథకాలపైన వివరణ చెబుతు ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పం చ్ స్వాతి ప్రభాకర్ గౌడ్, ఉప సర్పంచ్ మద్దిలేటి, మండల నాయకులు మధు, యాదగిరి, గోవింద్ నాయుడు, రణదీర్ రెడ్డి, గోవర్ధన్, బాబు రెడ్డి, చెన్నయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా సురేశ్ బాధ్యతలు

**మహ్మదాబాద్, జూలై5, ప్రభాతవార్త:** ఉమ్మడి గండీడ్ మండలం నూతన ఎస్సైగా బుధవారం సురేశ్ బాధ్యతలు చేపట్టారు. మహ్మదాబాద్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై సైదయ్య మహబూబ్‌నగర్ ఎస్పీ కా ర్యాలయానికి బదిలీపై వెళ్లగా నారాయణపేటలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సురేశ్ బదిలీపై మహ్మదాబాద్‌కు వచ్చారు. నూతన ఎస్సై ఎస్సై సురేశ్‌ను, బదిలీపై వెళ్లిన ఎస్సై సైదయ్యను టీడబ్ల్యూజేఎఫ్ నాయ కు లు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, రామకృష్ణారెడ్డి, హనుమంతు, వెంకటేశ్, దస్తయ్య పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం..

**- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి**

**మహ్మదాబాద్, జూలై5, ప్రభాతవార్త:**గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్కార్ అడుగులు వేస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ అ న్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మహ్మదాబాద్ మండలం కం చనపల్లి గ్రామంలో గొల్లకురుమల సంఘం భవనాన్ని శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షం లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తె లంగాణ వచ్చాక పల్లెల రూపురేఖలే మారాయన్నారు. గ్రామంలో పారి శుధ్యం మెరుగుపడిందని, ప్రతి జీపికి ట్రాక్టర్, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలతో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ మాధవిరాజ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భిక్షపతి, నాయకు లు గోపాల్‌రెడ్డి, లక్ష్మీరాజు, విష్ణు, సిద్ధు, కృష్ణ, రాధమ్మ పాల్గొన్నారు.

## పోషకాలకు దిట్ట చిరుధాన్యాలు

■మిల్లెట్స్ వైపు ప్రజల దృష్టి



దేవరకద్రలో పోషణ్ పక్వాడ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ(ఫైల్)

**దేవరకద్ర, జూలై 05 ప్రభాతవార్త:** నిరుపేదల ప్రధాన ఆహారంగా ఉన్న మిల్లెట్స్ ఇప్పుడు ఆరోగ్యంపరంగా అందరికి అవసరమయ్యాయి. దశాబ్దాల పాటు వాటికి దూరమై కోల్పోతున్నవేమిటో గుర్తించి ఇప్పుడు వాటి వినియోగం పెంచడానికి ప్రభుత్వాలు విస్తృత ప్రధాన్యం ఇస్తున్నాయి. అందులో భాగమే భారత విజ్ఞప్తితో ఐక్యరాజ్యసమితి 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. విశ్వవేదికపై గుర్తిస్తే సరిపోదని ప్రజల్లో అవగాహన పెరుగాలని కేంద్రం శాఖల వారిగా కార్యక్రమాలను చేపడుతుంది. అందులో భాగంగానే అంగన్‌వాడీకేంద్రాలలో పోషణ్ పక్వాడలో మిల్లెట్స్ ప్రధాన్యాత తెలిపే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇదివరకుసేంద్రీయ సాగు, ప్రవేటుకే పరిమితమైన చిరుధాన్యాల విషయం ప్రభుత్వ పరిదిలోకి రావడంతో ప్రజా వసర అంశంగామారింది. నేటి జీవనశైలి వ్యాధులను నిలువరించే సమతుల, పోషక విలువలున్న ఆహారం వైవిధ్యం పాటించాలని ప్రచారం చేస్తున్నారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో గత రెండునెలల క్రితం దాదాపు 13 రోజులపాటు ఈ పోషణ్ పక్వాడ నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా సిరి ధాన్యాలపై అవగాహన కల్పించారు. 8రకాల మిల్లెట్స్‌తో చేసుకొనే వంట పుస్తకం ఒకటి భారత మిల్లెట్స్ పరిశోధన సంస్థ వెబ్‌సైట్‌లో ఉంది. అందులోని రకాలను ఈ అవగాహన కార్యక్రమాలలో పరిచయం చేయడం జరిగింది.

**అరోగ్య ప్రయోజనాలు:** మనం తీసుకొనే ఆహారంలో బియ్యం, గోధుమ ఎక్కువ పాళ్లు ఉంటుంది. వీటి స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తినడం వల్ల అనేక విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు అభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. రక్తం వృద్ధికి, ఎదుగుదల, రోగనిరోదకశక్తి, జీవక్రియ మెరుగు సహా శరీరాన్ని సమర్థవంతంగా పనిచేయించగానికి ఆవసరమైన పోషక విలువలు అవి అందిస్తాయి.

**ఒక రోజులో కాదు:** రాత్రికి రాత్రి ప్రజలంతా మిల్లెట్స్ వైపు మారడం అసాధ్యం. అందుకు అవసరమైన దిగుబడులు లేవు. అందుకే ప్రతి రోజు భోజనంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలంటున్నారు. క్రమంగా వీటి వినియోగం పెంచాలని కూడ నిపుణులు సూచిస్తున్నారు కూడ.

**అవగాహన అవసరం:** చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. అప్పుడు వాటి వల్ల ప్రజలకు లాభాలు తెలుస్తాయి. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రమే వాటి గురించి అవగాహన కల్పిస్తున్నారు. గర్భిణులు, బాలలు, తల్లులకు వీటి ద్వారా సమకూరే పోషక విలువలను వారికి వివరిస్తున్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

◆పట్టణంలోని పలు వార్డులలో పర్యటన

◆సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలిపిన టీఆర్ఎస్ శ్రేణులు



వార్డులలో పర్యటిస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు

**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** పట్టణంలోని 15, 16వ వార్డులలో కౌన్సిలర్లు బండారు కృష్ణ, కౌన్సిలర్ పద్మ శేఖర్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు వార్డులలో పర్యటించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలిచిన తరువాత వనపర్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, ఎంబీబీఎస్ కళాశాల, నర్సింగ్ కళాశాల, మహిళా అగ్రికల్చర్ కళాశాల, నిరుపేదలైన మహిళలకు ప్రసూతి వైద్యశాల, రోడ్ల విస్తరణ, భూగర్భ జలాల పెరుగుదల, చెరువులలో నీటిని నింపడం వనపర్తి పట్టణానికి నీటి వరదతో ముప్పు రాకుండా జెర్రిపోతుల మైసమ్మ దగ్గర రామా టాకీస్ దగ్గర పెద్ద వంతెన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వారు వివరించారు. వనపర్తి పట్టణంలోని ప్రతి ఇంటికి మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు, రైతుబంధు, రైతుబీమా, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గొర్రెల కాపరులకు గొర్రెల పంపిణీ, గంగపుత్రులకు చేపల రవాణాకు వాహనాలు, దళితులకు దళితబంధు పథకం, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థి విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు ఉచిత కోచింగ్, చెరువుల అభివృద్ధి సుందరీకరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, రోడ్డు వెడల్పు కార్యక్రమం, సెంట్రల్ లైటింగ్‌తో అందంగా తీర్చిదిద్దడం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వివరించారు. వార్డుల పర్యటన కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ విశ్లేషకులు అరుణ్ ప్రకాష్, 1వ వార్డు కౌన్సిలర్ కాగితాల లక్ష్మినారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శులు గంధం పరంజ్యోతి, ఆవుల రమేష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ, శేఖర్ యాదవ్, ఎల్ఐసి కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, బైలు శ్రీను, మాజీ కౌన్సిలర్లు, హెచ్ఎం కుమార్, చీర్లకేశవులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నీలస్వామి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, సూరి, కెవికె రెడ్డి భరత్ కుమార్, వజ్రాల రమేష్, ఇంతియాజ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోలకు ఫోజులిచ్చారు తప్పా కాంగ్రెస్‌లో ఎవరు చేరలేదు

◆కాంగ్రెస్ వారికి మళ్లీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేరినట్టుగా స్వీకరించడం చిన్నారెడ్డికే తగును : మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** మంగళవారం హైదరాబాద్‌లో సోలీ పూర్, కోతులకుంట తండా నుండి రేవంత్‌రెడ్డిని కలిసిన వారందరూ ఎప్పటి నుంచో కాంగ్రెస్ పార్టీలో కొనసాగున్న వారేనని, బుధవారం మరో సారి కొత్తగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని ఫోటోలకు ఫోజులి చ్చారు తప్పా కొత్తగా ఎవరు కాంగ్రెస్ పార్టీలో చేరలేదని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఒకరు కోతులకుంట తండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్, మరొకరు సోలీపూర్ కాంగ్రెస్ పార్టీకి చెంది న వార్డు సభ్యులు మిగతా వారు వారి అనుచరులు అంతే తప్పా, కొత్తగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారని గందరగోళం సృష్టించడం తప్పా ఇంకేమీ లేదని ఆయన అన్నారు. ఇలాంటి నీతిలేని, విలువలులేని, అవమానకరమైన రాజకీయాలు చేయడం మానుకుంటే మంచిదని ఆయన పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌కు వినతి



జిల్లా కలెక్టర్‌తో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం

**కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్‌ను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి మున్సిపాటి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు సూరి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తు నిరసన



పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తు ప్రజాప్రతినిధులు, మండల అధికారుల ధర్నా

**ఖిల్లాఘణపురం, జూలై5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలోని స్థానిక మండల ప్రజాప్రతినిధులు , అధికారులు మూకుమ్మడిగా బుధవారం రోడ్డుపై బైఠాయించి ధర్నాలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి రవితేజ గ్రామంలో పందుల బెడదా ఎక్కువ అవుతున్నాయని గ్రామానికి దూరాన ఉంచాలని ఎరుకలి తిరుపతయ్యకు పలుమార్లు చెప్పిన నోటీసులు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో మంగళవారం గంగపుత్ర కాలనీలోని పందులను తరలించాలని తిరుపతయ్యకు వివరిస్తు ఉండగా అతని భార్య కార్యదర్శి రవితేజపై దాడి చేసి దూషించడంతో పోలీస్ స్టేషన్‌లో రవితేజ ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం కార్యదర్శిపై దాడిని ఖండిస్తు గ్రామ సర్పంచ్, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సామ్య నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగి గ్రామ కార్యదర్శి రవితేజపై దాడి చేయడం మంచిది కాదు ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా చట్టపరమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గ్రామంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ పాఠశాలలో, కూరగాయల మార్కెట్‌లో పందులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, సదరు యజమాని తిరుపతికి ఎన్నిసార్లు పంచాయతీ కార్యాలయం నుండి నోటీసులు ఇచ్చిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యనాయక్, ఎంపీడీవో విజయ్‌కుమార్, సర్పంచ్ వెంకట రమణ, కార్యదర్శి రవితేజ, ఉప సర్పంచ్ యాదయ్య, పేపర్ చెన్నయ్య, క్యామ వెంకటేష్, చింతల్ శేఖర్, జన్ను, మధు, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ఘన సన్మానం



ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 05 ప్రభాతవార్త:** తెల్కపల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.ఒక కోటి మంజూరు చేయడంతో మండల వాసులు ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి నందుకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

- టీఎఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుపల కిషోర్ కుమార్‌రెడ్డి



జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీఎఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుపల కిషోర్ కుమార్‌రెడ్డి విమర్శించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనుపల కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి అమరేందర్‌లు మాట్లాడుతూ... దేశంలో అత్యధిక బడ్జెట్ కలిగిన రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటని పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టడమే కానీ పేద ప్రజలకు ఉపయోగపడే విద్యా, వైద్య సదుపాయాలను కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని , రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొడితే న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 25వేలు ఉపాధ్యాయనియామకాలు భర్తీచేయాల్సి ఉండగా వాటికి సంబంధించిన ప్రక్రియకు ఇప్పటి వరకు ముందుకు రాక పోవడం ఈ ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్దికి నిదర్శనంగా కనబడుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్‌నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి కళ్యాణ్, టీఎన్ఎస్ఎఫ్ వనపర్తి జిల్లా నాయకులు వంశీ, నాగరాజు, టీఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్తగుల్ల శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



రోగులకు ఉచితంగా మందులను అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై05 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ ఉప్పల అచల్ ఆధ్వర్యంలో కామినేని డాక్టర్ల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో 223 మందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా అచల్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 160 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించి ఉచితంగా మందులుఅందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, ఉప సర్పంచ్ మల్లేష్, నాయకులు దారమోని గణేష్, వార్డు సభ్యులు, మిత్రమండలి సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష విధించిన వనపర్తి ఫోక్సో కోర్టు

**వనపర్తి క్రైమ్, జూలై5, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం రామన్‌పాడు గ్రామానికి చెందిన ఓ బాలికను అత్యాచారం చేసిన దోషికి ఫోక్సో కోర్టు జడ్జీ సునిత బుధవారం 20 ఏళ్ల పాటు జైలు శిక్ష, రూ. 2వేలు జరిమాన విధించారు. బాలికలు, మహిళల పట్ల జరిగేనేరాలపై న్యాయ స్థానం సీరియస్‌గా వ్యవహించింది. వనపర్తి ఫోక్సో కోర్టులో ఇది మొదటి తీర్పు అని వనపర్తి అదనపు జిల్లా కోర్టు పీపీ చంద్రశేఖర్‌రావు తెలిపారు. జిల్లా ఫోక్సో కోర్టులో ఇదిమొదటి తీర్పుకావడంతో మహిళా సంఘాలు తీర్పును హర్షిస్తున్నాయి. బాలికలు, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారా లు, దౌర్జన్యాలను అరికట్టేందుకు శిక్షలు కఠినంగా ఉంటాయని జడ్జీ సునిత హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలి



నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీతో నాగం శశిధర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 05 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు సి.కోటయ్య ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నిరంకుశ పాలనను ప్రజలకు వివరించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీకి నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థంరవి, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్, తిమ్మాజిపేట పాండు, నాయకులు శ్రీకాంత్, భీముడు, హైమద్ పాష, సత్యం తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాంబాబు యాదవ్ జన్మదినోత్సవం



**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** కార్మిక ఉద్యోగుల ఆశాజీవి ఎప్పటికప్పుడు ప్రతి సమస్యను పరిష్కరిస్తు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఎల్లవేళలా అండగాఉంటున్న బీఆర్ఎస్ కెవి రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ జన్మదినం సందర్భంగా బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌ఎంప్లాయిస్‌ఆధ్వర్యంలోజన్మదినవేడుకలనుఘనంగా నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప దేవాలయంలో పూజలు



అయ్యప్ప ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరచింత, జూలై5, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అమరచింతలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహాలకు, సంతాన నాగులకు పంచామృత అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామిపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, అమరచింత పట్టణంలో వెలసిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రశాంత్ కుమార్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులుశాలువా, పూలమాలతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో జుబేర్ అహ్మద్, వెంకటేశ్వర్‌రెడ్డి, జాన్, మన్నన్, అయూబ్ పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడును కోల్పోవడం బాధకరం



కుడుముల భాస్కర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త:** బాల్ బ్యాడ్మింటన్ ఆర్గనైజింగ్ సెక్రటరి కుడుముల భాస్కర్‌రెడ్డిలాంటి క్రీడాకారుడిని కోల్పోవడం చాలా బాధకరమని సిల్వర్ జూబ్లీక్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి అన్నారు. గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన కుడుముల భాస్కర్‌రెడ్డి సంతాప సభను బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతాప సభ కార్యక్రమానికి సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డితో పాటు పలువురు క్రీడాకారులు హజరైఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చంద్రమౌళి, రాజు, దామోదర్‌రెడ్డి, అంజి, సజీవన్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత

**వెల్దండ, జూలై05 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పర్మినెంట్ చేయడంతో పాటు వేతనాలు పెంచాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డికి సీఐటీయూ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పర్మినెంట్, కార్మికుల జీవో నెం.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు, కారోబర్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెకు వెళ్తున్నామని, సమస్యలు పరిష్కారం కాని యెడల జూలై 21 నుంచి నిరవధిక సమ్మె చేస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కారోబర్ మురళి, లక్ష్మయ్య, రాజు, నీలమ్మ, భీమమ్మ, అనుసూయ, అరుణమ్మ, కృష్ణయ్య, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులపై ప్రణాళికలు రూపొందించండి : జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు విట్ట శ్రీనివాస్‌రెడ్డి



మద్దిగట్ల విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు విట్ట శ్రీనివాస్‌రెడ్డి

**పెద్దమందడి, జూలై5, ప్రభాతవార్త:** 9ఏళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వం ,సీఎం కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గంలో అమలవుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు కార్యకర్తలు అవగాహన కల్పించాలని పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు విట్ట శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకులుచాపలసత్యారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి గ్రామానికి ప్రభుత్వంలో ఏఏ సంక్షేమ పథకాలు మంజూరయ్యాయో, ప్రతి కుటుంబానికి ప్రభుత్వంలో ఏఏ సంక్షేమ పథకాలు అందాయో అని పూర్తి సమాచారంతో గ్రామాలలో పర్యటించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని వారు పిలుపునిచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుభీమా, వరి ధాన్యం కొనుగోలు, తదితర పథకాలపై వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించి బీఆర్ఎస్‌పార్టీకి ఓటు వేసే విధంగా కార్యకర్తలు సంసిద్ధులై ప్రజలకు పథకాల గురించివివరించాలని వారు పిలుపునిచ్చారు. మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఏదో రకమైన సంక్షేమ పథకం అందించగలిగామని వాటిని ప్రజలకు గుర్తు చేయాలని వారన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్‌రెడ్డి, సింగిల్‌విండో ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, గట్లఖానాపూర్ సర్పంచ్ కోట్ల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు హనుమంత్, జానకి రాములు, రఘువర్ధన్‌రెడ్డి, పి.శ్రీనివాస్ గౌడ్, పోతుల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, కొండా రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉప్పరి సత్యం సాగర్, సేనాపతి, శివారెడ్డి, నత్తి చంద్రయ్య, రాములు గౌడ్, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి, బస్వరాజు, తదితరులుపాల్గొన్నారు.



మనిగిల్లలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## టీఆర్ఎస్ నాయకుడు శివ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**వనపర్తి టౌన్, జూలై5, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 2వ వార్డు టీఆర్ఎస్ పార్టీకి చెందిన శివ తండ్రి తిరుమలయ్య మరణించిన విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తో పాటు కౌన్సిలర్ కాగితాల లక్ష్మి నారాయణ మృతుని నివాసానికి వెళ్లిపరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో పట్టణ పార్టీ ఇంచార్జీ అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, దేవర్ల శేఖర్, రహీం, ఎల్ఐసి కృష్ణ, ఆవుల రమేష్, పరంజ్యోతి, చీర్ల కేశవులు, మాధవపల్లి శ్రీనివాసులు, అశ్విని, రమేష్, ఇలియాస్ సురేందర్ అస్లం తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.30లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కు అందజేత


ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 5 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని తుమ్మలకుంట తాండకు చెందిన రామావత్ రాంజా, ఆయన భార్య భారతి తుక్కుగూడలోని కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు గోడ కూలి రాంజా మృతి చెందారు. భారతి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బాధితులకు రూ.30లక్షల నష్ట పరిహారం అందించాలని సూచించడంతో మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు కంపెనీ ప్రతినిధులు రూ.30లక్షల ఫిక్స్‌డ్‌డిపాజిట్ చెక్కును అందించారు. కార్యక్రమంలో శ్రీను నాయక్, సీత్యానాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బీఎల్ఓలతో సమీక్షా సమావేశం


బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 05 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ అధ్యక్షతన బుధవారం బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఓటర్ జాబితాను తప్పులు లేకుండా నమోదు చేయాలని, 18 సంవత్సరాలు పైబడినవారిని గుర్తించి ఓటర్‌గా నమోదుచేయాలని, గ్రామాల్లో మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించి ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాసులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశ గడువు పొడిగింపు : ప్రిన్సిపాల్


ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల

**వీపనగండ్ల, జూలై5, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు జూనియర్ కళాశాల మొదటి సంవత్సర ప్రవేశాల తేదీని జూలై 30వ తేదీ వరకు పెంచడం జరిగిందని, మా కళాశాలలో ఎంపీసీ, బైపీసీ,సీఈసీ, తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్లు పొందాలని ఆయన తెలిపారు. మా కళాశాలలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధిస్తామని, ఉచిత స్టడీ మెటీరియల్, స్కాలర్‌షిప్, బస్ పాస్ సౌకర్యం ఉంటుందని, పదవ తరగతి పాసైన విద్యార్థులు మా కళాశాలలో ఈనెల 30వ తేదీ వరకు అడ్మిషన్లు పొందవచ్చునని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**శ్రీరంగాపురం, జూలై5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో బుధవారం భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా వెంకటేష్ సాగర్, ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్, కోశాధికారి మేస్త్రీ కురుమయ్య, ప్రధాన కార్యదర్శి జనార్దన్, గౌరవ అధ్యక్షులు రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, సాయన్న, దొరబాబు, మల్లయ్య, ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడు చీర్ల వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ కార్మిక సంఘానికి కృతజ్ఞతలు తెలిపి, కార్మిక సంఘం అభివృద్ధి కోసం కార్మికుల పక్షాన ఎల్లపునపడు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెల్టూరుకు రాష్ట్ర హ్యాండ్లూం కమిషనర్ రాక

- మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఉన్ని చేనేత సహకార సంఘం జిల్లా నాయకులు వెంకటేష్

**పెద్దమందడి, జూలై5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఉన్ని, చేనేత సహకార సంఘాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర హ్యాండ్లూం కమిషనర్ బుద్ద ప్రకాష్ రానున్నారని మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఉన్ని చేనేత సహకార సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వెల్టూరు గ్రామంలోని చేనేత కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, పెన్షన్లు ,చేనేత మగ్గాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ , పెండింగ్ బిల్లులుతదితర అంశాలపై కమిషనర్‌తో చర్చించడంతో పాటు చేనేత మగ్గాలను పరిశీలిస్తారని ఆయన పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కొత్తకోట, జూలై5, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని మహేశ్వరి లాడ్జీలో మంగళవారం నవీన్ (43) ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా నందికొట్కూర్ తాలూకా కొండేలా గ్రామ వాసి కాగా లాడ్జీలో గతవారం రోజుల నుండి ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మానసికంగా క్షోభకు గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పూనుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత

**వెల్దండ, జూలై05 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పర్మినెంట్ చేయడంతో పాటు వేతనాలు పెంచాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డికి సీఐటీయూ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పర్మినెంట్, కార్మికుల జీవో నెం.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు, కారోబర్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెకు వెళ్తున్నామని, సమస్యలు పరిష్కారం కాని యెడల జూలై 21 నుంచి నిరవధిక సమ్మె చేస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కారోబర్ మురళి, లక్ష్మయ్య, రాజు, నీలమ్మ, భీమమ్మ, అనుసూయ, అరుణమ్మ, కృష్ణయ్య, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# దేవాలయాలకు మహర్దశ..!

- దేవరకద్ర నియోజకవర్గంలోని 45 దేవాలయాలు ధూపదీప నైవేద్యం కింద ఎంపిక
- ఫలించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి ప్రయత్నం


ధూపదీప నైవేద్యం కింద ప్రకటించిన బస్వాయపల్లి దేవాలయం

**దేవరకద్ర, జూలై 5 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని దేవాలయాలకు మహర్దశ రాబోతుంది. ధూపదీప నైవేద్యం కింద ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన దేవాలయాలలో దేవరకద్ర నియోజకవర్గంలోని 45 దేవాలయాలు ఉన్నాయి. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక చొరవతో ఇది సాధ్యమైంది. దీంతో దేవరకద్ర నియోజకవర్గంలోని దేవాలయాలకు అభివృద్ధికి బాట వేసినట్లైంది. దీనికి గాను దేవరకద్ర నియోజకవర్గంలో ధూపదీప నైవేద్యం కింద ప్రకటించిన దేవాలయాలను ఇదివరకేప్రొసెడింగ్స్‌లను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి సంబంధిత దేవాలయాల నిర్వాహకులకు అందజేశారు.

**ధూపదీప నైవేద్యం కింద ప్రకటించిన దేవాలయాలు ఇవే :** దేవరకద్ర నియోజకవర్గంలో ధూపదీప నైవేద్యం కింద ఎంపిక చేసిన దేవాలయాలు ఈ విధంగా ఉన్నాయి. దేవరకద్ర మండలంలో గోపన్‌పల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయం ధూపదీప నైవేద్యం కింద ఎంపికైంది. అలాగే మండలంలోని బస్వాయపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయం, కోయిల్ సాగర్ లోని శివాంజనేయస్వామి దేవాలయం, లక్ష్మీపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయం, నాగారంలో కాశివిశ్వేశ్వర శివాలయం, మీన్గవానిపల్లి ఆంజనేయస్వామి దేవాలయం, దేవరకద్రలో కుర్వగేరిలోని ఆంజనేయాస్వామి దేవాలయం, అడ్డాకుల మండలంలో చిన్నమునగాల్‌చేడ్‌లోని శివాంజనేయస్వామి దేవాలయం, వర్నెలో రామలింగేశ్వరస్వామి దేవాలయం, పొన్నకల్‌లో రామాలయం, రామలింగేశ్వరస్వామి దేవాయాలు, శాఖాపూర్‌లో సీతారంపల్లి ఆంజనేయస్వామి దేవాలయం, నాగయ్యపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం, గౌరిదేవిపల్లిలో ఆంజనేయస్వామ దేవాలయం, తిమ్మాయిపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం, కందూర్‌లో వీరభద్రస్వామి దేవాలయం, మూసాపేట మండలంలో కొమ్మిరెడ్డిపల్లిలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం, దత్తాత్రేయస్వామి దేవాలయం, జానంపేటలో వీరభద్రస్వామి, ఆంజనేయస్వామి, మార్కెండేయస్వామి దేవాలయాలు, నిజాలపూర్‌లో ఆంజనేయస్వామి దేవాలయం, మూసాపేట బసవేశ్వరస్వామి దేవాలయం, భూత్‌పూర్ మండలంలో అన్నసాగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం, రావులపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం, మదిగట్లలో శ్రీప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, కొత్తూరలో శివహనుమాన్ దేవాలయం, చిన్నచింతకుంట మండలంలో మద్దూర్‌లో రామలింగేశ్వరస్వామి దేవాలయం, కురుమూర్తిలో ఆంజనేయాస్వామి దేవాలయం, అమ్మాపూర్‌లో ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీస్వయంభూరామాలయం, చిన్నచింతకుంటలో వివాంజనేయాస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, పర్దిపూర్‌లో ఆంజనేయాస్వామి దేవాలయం, శివాలయం, పల్లమర్రిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం, ఈశ్వరస్వామి దేవాలయం, లాల్‌కోటలో ఆంజనేయాస్వామి దేవాలయం, లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, శివాలయం, కొత్తకోట మండలంలో పామాపూర్‌లో వేదమాత గాయత్రి దేవాలయం, పాలెంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయం, సంకిరెడ్డిపల్లిలో శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో గాజుల పేట గ్రామంలో ఆంజనేయస్వామి దావాలయం, శివాలయం, సీతారామ దేవాలయం, ఇప్పలపల్లిలో సీతారామాంజనేయా స్వామి దేవాల యాలు ధూపదీప నైవేద్యం కింద ఉంపికయ్యాయి.



**ప్రభుత్వానిది మంచి ఆలోచన : మఠం సురేశ్‌స్వామి, అర్చకుడు గోపన్‌పల్లి, దేవరకద్ర మండలం**

ధూపదీప నైవేద్యం పథకాన్ని ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన చాలామంచిది. దీనివల్ల దేవాలయాలు మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారమేర్పడుతుంది. దేవాలయాల నిర్వహణ చాలా సులభతరమవుతుంది. దేవాలయాలను ధూపదీప నైవేద్యం కింద ప్రకటించినందుకు ఎమ్మెల్యే ఆలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

# కాంగ్రెస్‌ను గెలిపించి.. సోనియమ్మ రుణం తీర్చుకుందాం

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్
- ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ
- కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎంపీపీ తూడి మేఘారెడ్డి
- కన్మనూరు, బలీద్‌పల్లి గ్రామాలలో పల్లెబాట కార్యక్రమంలో మేఘారెడ్డికి ఘన స్వాగతం

**అడ్డాకల్, జూలై5, ప్రభాతవార్త:** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలలను సాకారం చేస్తు ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు , పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అడ్డాకుల మండలంలోని బలీద్‌పల్లి, కన్మనూరు గ్రామాలలో పల్లెబాట కార్యక్రమంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మేఘారెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, టీఎంఆర్ యువసేన కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువత మేఘారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని గ్రహించినప్పటికీ తెలంగాణ యువత విద్యార్థులు ఆత్మ బలిదానాలను ప్రత్యక్షంగా చూసినా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 1200 ఉన్న సిలిండర్ ధరను రూ.500కే అందిస్తామని, ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లాఘణపురం మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఐ.సత్యారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, గట్లఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, బలీద్‌పల్లి మాజీ ఎంపీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, టీఎంఆర్ యువసేన నాయకులు తిరుపతి యాదవ్, మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్, కన్మనూరు మాజీ సర్పంచ్ అగ్గి రాములు యాదవ్, శ్రీనివాసులు, వెల్టూరు వివేక్ సాగర్, తదితరులు ఉన్నారు.


బలీద్‌పల్లిలో గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతున్న మేఘారెడ్డి


బలీద్‌పల్లిలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి


మేఘారెడ్డిని సన్మానిస్తున్న యువకులు

# పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాముల తనిఖీ

- రానున్న ఎన్నికలు జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి, జూలై5, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను వనపర్తి జిల్లాలో సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు పొలిటికల్ పార్టీ ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం ఈవీఎం గోదాము పార్టీ ప్రతినిధుల సమక్షంలో నెలవారీ తనిఖీ చేసి అందులో ఎఫ్ఎల్‌సి సందర్భంగా డిఫెక్ట్ ఉన్నవిగా గుర్తించిన 17 బ్యాలెట్ యూనిట్లు , 3 కంట్రోల్ యూనిట్లు, 1 వివి ప్యాట్‌ను మరమ్మతుల నిమిత్తం హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌కు తరలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్ ఎలక్టోరల్ రోల్ జాబితా, నూతన ఓటర్ల నమోదు, పోలింగ్ స్టేషన్ల మార్పు, పార్టీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్‌ల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అక్టోబర్ 1,2023 నాటికి 18 సం.ల వయసు పూర్తి చేసుకుంటున్న యువత ముందుగానే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సం.ల వయసు నిండిన ప్రతి యువతి యువకుడు తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా బూత్ స్థాయిలో అవగాహన కల్పించాలని పార్టీ ప్రతినిధులను కోరారు. వనపర్తి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేరకు ఈవీఎంలు ఉన్నాయని వాటిని ఇటీవలే పార్టీ ప్రతినిధుల సమక్షంలో విజయవంతంగా మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎం ల పనితీరు, అవగాహన కల్పించేందుకు త్వరలోనే బూత్ స్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, బీజేపీ తరపున వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరుపున వేణాచారి, కొండారెడ్డి, యంఐఎం తరపున రహీమ్, సీపీఎం తరపున ఎండి జబ్బార్, సీపీఐ నుండి రమేష్, టీడీపీ నుండి సయ్యద్ జమీలుల్లా తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎం గోదామును తనిఖీ చేసి, అనంతరం మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# తెలంగాణకు ప్రవాసులు చేయూతనివ్వాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, జూలై5, ప్రభాతవార్త:** తెలంగాణకు ప్రవాసులు చేయూతనివ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రం టంపాలో బీఆర్ఎస్ యుఎస్ఏ కన్వీనర్ చందు తాళ్ల అధ్యక్షతన నిర్వహించిన ప్రవాస తెలంగాణ వాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... 9 ఏళ్లలో తెలంగాణ స్వరూపం మారిపోయిందని, హైదరాబాద్ పేరు అంతర్జాతీయంగా మరింత ఆదరణ చూరగొంటున్నదని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన పారిశ్రామిక దిగ్గజాలు పెట్టుబడులతో తెలంగాణకు వరుస కడుతున్నారని మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాలలో తెలంగాణ వేగంగా విస్తరిస్తున్నదని, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతో ముందడుగు వేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రైతుబీమా, రైతుబంధు, అందుబాటులో విత్తనాలు, వ్యవ సాయానికి 24 గంటల కరెంటుతో తెలంగాణ సాగు దశ మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలలో ఇస్తున్న అవార్డులే దీనికి నిదర్శనమని అన్నారు. ఎదుగుతున్న తెలంగాణకు మట్టి బిడ్డల సహకారం కావాలని, అంతకుముందు హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్లోరిడాలో మంత్రికి వేద పండితులు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, టోని జాను, మోహిత్ కర్పూరం, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరియా అధ్యక్షులు అనిల్ బందారం, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి కంచర్ల, తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా అధ్యక్షురాలు మహతి రెడ్డి, నాట్స్ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, భానుప్రసాద్ ధూళిపాల, శేఖరం కొత్త, హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్లోరిడా అధ్యక్షులు సాయి వర్మ, సీతారం రెడ్డి భవనం, శ్రీకాంత్ జలగం, అశోక్ వర్ధనం, నరేందర్ మెతుకు, సుధాకర్, సత్య, ఉదయ్, వెంకట్ ఎంకా, నాగరాజురెడ్డి, నల్లా, అరవింద్ తక్కళ్లపల్లి, రజనీకాంత్ కొసనం తదితరులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

# కేజీబీవీ సిబ్బంది బోధన సామార్థ్యాలను పెంచాలి

- మెనూ ప్రకారం విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలి : జీసీడీవో సుబ్బలక్ష్మి


పెద్దమందడి కేజీబీవీ సిబ్బందితో మాట్లాడుతున్న జీసీడీవో సుబ్బలక్ష్మి

**పెద్దమందడి, జూలై5, ప్రభాతవార్త:** జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయినిలు విద్యార్థినిల బోధన సామార్థ్యాలను పెంచి 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జీసీడీవో సుబ్బలక్ష్మి కేజీబీవీ సిబ్బందికి సూచించారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను జీసీడీవో తనిఖీ చేశారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని సిబ్బంది ప్రత్యేక కృషితో జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని ఆమె తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలోని అన్ని తరగతులకు వెళ్లి విద్యార్థుల విద్య సామార్థ్యాలను ఆమె పరిశీలించారు. పాఠ్యాంశాల వారీగా విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటుపాఠశాలలో పరిశుభ్రతపై పర్యవేక్షించారు. బోధన, బోధనేతర సిబ్బందితో ప్రత్యేక సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వో లక్ష్మిదేవమ్మ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.


విద్యార్థుల విద్య సామార్థ్యాలను పరిశీలిస్తున్న జీసీడీవో